# ఇందిరమ్మ ఇండ్ల పేరిట-ఇసుక అక్రమ రవాణా



## పట్టించుకోని రెవెన్యూ అధికారులు

**టీ మీడియా, జనవరి 16, కొల్చారం :** రాజకీయ నాయకుల అండదండలతో ఇసుక అక్రమ రవాణా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. కొల్చారం మండలం వెంకటాపూర్, కొంగోడు తదితర ప్రాంతాల నుండి రాత్రి సమయాలను అటవీ ప్రాంతాలు, హల్దీ వాగు నుండి ఇసుక అక్రమ రవాణా చేసి గ్రామ సమీపంలో రోడ్ల పక్కన నిల్వ ఉంచుతున్నారు. మండలంలోని వెంకటాపూర్ లో అటవీ ప్రాంతం నుండి రాత్రి సమయాల్లో తీసుకువచ్చిన ఇసుకను క్రీడా ప్రాంగణం, పల్లె ప్రకృతి వనాలలో నిలువ చేశారు.గ్రామానికి చెందిన సర్పంచ్ కుమారుడి ప్రమేయంతోనే రాత్రి సమయాల్లో ఇసుక అక్రమ రవాణా కొనసాగుతున్నట్లు గ్రామస్తులు ఆరోపించారు. ఇందిరమ్మ ఇంటికి బాత్రూం నిర్మాణానికి ఇసుక తీసుకువస్తే కేసులు నమోదు చేసే రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులు సర్పంచ్ కుమారునికి అక్రమ రవాణాలో సహకరిస్తున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అటవీశాఖ అధికారులు ఇసుక అక్రమ రవాణా దారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయమై కొల్చారం తహసిల్దార్ శ్రీనివాసాచారిని వివరణ కోరగా ఇసుక డప్పుల విషయం తన దృష్టికి రాలేదని విచారణ జరిపి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

# గ్రామీణ కళాకారులను ప్రోత్సహించాలి

## -ఎస్సై జగదీష్



**టీ మీడియా , జనవరి 16, తిరుమలాయపాలెం** :తిరుమలాయపాలెం మండల కేంద్రంలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ ముగ్గుల పోటీల్లో భారీగా మహిళలు పాల్గొన్నారు సాయంత్రం జరిగిన సభలో తిరుమలాయ పాలెం మండల ఎస్సై జగదీష్ పాల్గొని ప్రసంగించారు ఈ యొక్క సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ తిరుమలాయపాలెం మండల కేంద్రంలో నిరుపేద కుటుంబంలో పుట్టి కళాకారుడుగా రాణిస్తూ గుంటూరులో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలో కొత్తపల్లి కొత్తపల్లి శేషు గారి దర్శకత్వంలో మహాశయులు మళ్లీ పుట్టండి అనే లఘు చిత్రానికి ఉత్తమ లఘు చిత్రం గా అవార్డు రాటవం జరిగింది ఇందులో నటించిన కొమ్ము రమేష్ అజిత లకు అవార్డు రావడం మన గ్రామానికి మండలానికి గర్వకారణం అని ఆయన అన్నారు అట్లాగే దొడ్డి కొమరయ్య సినిమా దర్శకుడు మహాలంక సేనాపతి గారు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక సారధిగా కొమ్ము రమేష్ ప్రపంచ వేదికల మీద రాష్ట్రములో జిల్లాలో గ్రామాలలో జానపద కళల్లో గత 25 సంవత్సరాల నుండి వందల వేల ప్రోగ్రామ్స్ ఇస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్న రమేష్ ని అభినందించడం జరిగింది పోస్టల్ డిపార్ట్మెంట్ జాతీయ నాయకులు దళిత రత్న అవార్డు గ్రహీత డాక్టర్ జూగుంట్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజంలో జరిగే రుగ్మతలు వివక్షలపై పాట పాడుతూ చిత్రాలు నటిస్తూ ప్రజలను చైతన్యం పరుస్తున్న గాయకుడు నటుడుగా కొమ్ము రమేష్ కొమ్ము అజిత అని కొనియాడారు సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ కొమ్ము రమేష్ తన చిన్నతనం నుంచే పేద ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను తన పాటలు ఆటలు ఆడుతూ సమాజాన్ని జాగృతం చేయడంలో కీలకపాత్ర పోషించాడని ఆయన అన్నారు అనంతరం ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ ఎస్ఐ జగదీష్ గారు బహుమతులు ప్రధానోత్సవం చేయడం జరిగింది. ప్రథమ బహుమతి కొమ్ము లెనిన్ కుమారి రెండవ బహుమతి పి నాగజ్యోతి మూడో బహుమతి టి అశ్విని నాలుగో బహుమతి కొమ్ము కృష్ణవేణి ఐదో బహుమతి కొమ్ము వెన్నెల అందజేయడం జరిగింది యొక్క కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి వెగనాటి మంగతాయారు దొండేటి సుగుణమ్మ వారితోపాటు సర్పంచ్ ధారావత్ సుజాత సర్పంచి కామల్ల సువార్త సర్పంచి చిర్ర నర్సమ్మ సర్పంచి ఆరంపుల వినోద సోషల్ యాక్టివిటీ మట్టి ప్రసాద్ ఐకెపి ఎపిఎం కలకోట సంపత్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కొమ్ము వెంకట బిక్షమయ్య ప్రముఖ కవి లెనిన్ శ్రీనివాస్ కొలిచలం స్వామి నిర్సుల వెంకటేష్ కొమ్ము వీరబాబు జబర్దస్త్ డైరెక్టర్ పెరుగు విజయ్ కుమార్ అబ్దుల్ రెహమాన్ సామ్రాజ్యం జయ వీరితోపాటు రాత్రి నిర్వహించిన దుంధాం కార్యక్రమంలో కళాకారులు ఆడి పాడిన పాటలను ప్రజలు అలరింపజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పోలబోయిన ముత్తయ్య కొమ్ము వెంకన్న బొజ్జ ముత్తయ్య కొలిచలం స్వామి పప్పుల ఉపేందర్ ప్రసాద్ దొండేటి నిర్మల్ రావు పిట్టల పాపారావు రామనబోయిన రవి సోమ పొంగు రాము తదితరులు పాల్గొన్నారు.

## రహదారి భద్రతపై అవగాహన



**టీ మీడియా, జనవరి 15,చిన్నంబావి**: చిన్నంబావి మండల కేంద్రంలో పెద్ద మారూర్, చిన్న మారుర్, గ్రామ పంచాయితీ కార్యాలయంలో రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరు పాటిస్తూ క్షేమంగా ఇంటికి వెళ్లాలని చిన్నంబావి మండల ఎస్సై. ఎ నాగరాజు ఈ సందర్భంగా తెలియజేశారు.శుక్రవారం పెద్ద మా రూర్ గ్రామ పంచాయతీలో రోడ్డు భద్రత నియమాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు ద్విచక్ర వాహనం నడిపేవారు హెల్మెట్ ధరించాలని, కారు, నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం, సేవించి వాహ్వానం, నడతనడపరాదని వాహన పత్రాలు ఆర్ సి, ఇన్సూరెన్స్, లైసెన్స్, ఉండాలని, తెలిపారు. అదేవిధంగా గ్రామ ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ సర్పంచ్ భర్త కె లక్ష్మయ్య ఉపసర్పంచ్ ఎం నరేష్ యాదవ్, వార్డు మెంబర్లు, కే ఎల్లయ్య, వెంకటరాముడు, లోకేష్, నరేష్, గ్రామస్తులు, యువత, తదితరులు పాల్గొన్నారు.


## సభా వేదికను పరిశీలించిన కూనంనేని, బాగం

**టీ మీడియా , జనవరి 16 ,ఖమ్మం :** భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవ ముగింపు సభ జరిగే ఎస్ఆర్అండ్బిజిఎన్ఆర్ కళాశాల మైదానంలో సభా స్థలిని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ఆహ్వాన సంఘ ప్రధాన కార్యదర్శి బాగం హేమంతరావు పరిశీలించారు. పూర్తి డిజిటల్ వేదిక కావడంతో తగు సూచనలు చేశారు. అతిథుల ప్రవేశంకు సంబంధించి –ఏర్పాట్లను పరిశీలించారు. మూడు ప్రదర్శనలు ఇల్లందు క్రాస్ రోడ్డు వద్ద ఏకమై సభా స్థలిలోకి ప్రవేశించే మార్గాన్ని –పరిశీలించారు. నిర్వాహకులకు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు.



## రోడ్డు ప్రమాదంలో దంపతుల మృతి

**లక్షెట్టిపేటలో విషాదం...**



**టీ మీడియా , జనవరి 16 ,లక్షెట్టిపేట:** మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట పట్టణానికి చెందిన జనరల్ స్టోర్ యజమాని పాలకుర్తి సత్యనారాయణ(63), రమాదేవి (59) దంపతులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన విషాదాన్ని నింపింది... వివరాలలోకి వెళితే... అయ్యప్ప మాల ధరించిన ఇరువురు దంపతులు ఈ నెల 8న ఓ ప్రైవేట్ సర్వీస్ (టూా16 ౹+ 5299)లో శబరిమలై దర్శనానికి వెళ్లారు. 15న మకర సంక్రాంతి రోజున అయ్యప్ప స్వామి దర్శనం చేసుకొని తిరుగు ప్రయాణంలో కన్యాకుమారి వద్ద బైపాస్ రోడ్ లో గురువారం సాయంత్రం సమయంలో అయ్యప్ప స్వాముల కోసం రెండు గంటల సేపు టూరిస్ట్ నిలిపివేశారు. సముద్ర స్నానం, అక్కడున్న దేవాలయాలు సందర్శించి టూరిస్ట్ ఆపిన చోటికి రాత్రి 9 గంటలకు వచ్చిన సత్యనారాయణ, రమదేవి దంపతులు రోడ్డు ఇటువైపు నుండి రోడ్డు అటువైపున సర్వీస్సు ఎక్కడానికి దాటుతుండగ ఓ గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో దంపతులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాలను కన్యాకుమారి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## సర్పంచ్‌లకు పూర్వవిద్యార్థుల సన్మానం

**టీ మీడియా,జనవరి16, సింగరేణి (కారేపల్లి):** విద్యాభివృద్ధికి ప్రజాప్రతినిధులు బాసటగా నిలవాలని పూర్వవిద్యార్థుల సంక్షేమ సంఘం నాయకులు కోరారు. శుక్రవారం కారేపల్లి మండలం బాజుమల్లాయిగూడెం హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన బాజుమల్లాయిగూడెం, చీమలపాడు, పాటిమీదగుంపు, నానునగర్‌తండా సర్పంచ్ లు కోరం కోటమ్మ, మాలోత్ లలిత, గుగులోత్ సుజాత, మాలోత్ విజయకుమారి లకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వీరితో పాటు పూర్వ విద్యార్థులలో ఎస్సైగా పని చేస్తున్న సీఐగా పదోన్నతి పొందిన పోతుల శ్రీధర్‌ను సత్కరించారు. ఈసందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ బాజుమల్లాయిగూడెం హై స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణంతో పాటు, అవసరమైన అన్ని మౌళిక వసతుల కల్పనకు శాయశక్తులా కృషి చేస్తామన్నారు. గ్రామాల్లో కుటుంబ నిర్వహణకు పిల్లలను పనికి తీసుకెళ్తున్నారని, దాని వలన పిల్లల భవిష్యత్తులు నాశనం అవుతుందని, చట్ట ప్రకారం నేరమవుతుందన్నారు. పిల్లల చదవు, ప్రవర్తనపై తల్లిదండ్రుల నిరంతర పర్యవేక్షణ అవసరమన్నారు. అందరి సహకారంతో గ్రామాభివృద్ధి, విద్యాభివృద్ధికి పాటుపడతామని సర్పంచ్‌లు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు భూక్యా హాస్మీ, పోతుల శ్రీధర్,గుర్రం హరినాథ్, సిలివేరు రమేష్, గుజ్జర్లపూడి మాధవరావు, జ్యోతుల సోమయ్య, పాల్గొన్నారు.



# త్వరలో అన్నీ ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ



● **నియామక పత్రాల పంపిణీలో సీఎం రేవంత్**

**టీ మీడియా, జనవరి 16, హైదరాబాద్ బ్యూరో :** గత ప్రభుత్వ పెద్దల ఉద్యోగాలు ఊడగొట్టి.. తమకు ఉద్యోగాలు ఇచ్చే ప్రజా ప్రభుత్వాన్ని యువత తెచ్చుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వివిధ శాఖల్లో గ్రూప్–3 ఉద్యోగాలకు ఎంపికైన 1,370 మందికి శిల్పకళా వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియామక పత్రాలను సీఎం చేతుల మీదుగా అందజేశారు. 2014 నుంచి బీఆర్?ఎస్? ప్రభుత్వం ఉద్యోగాలు భర్తీ చేయలేదని ఆక్షేపించారు. గత ప్రభుత్వం సొంత లాభం చూసుకుందని, కుటుంబం, పార్టీ, రాజకీయ అవసరాలే ప్రాధాన్యంగా పని చేసిందని మండిపడ్డారు. వారి ఉద్యోగాలు ఊడితేనే నిరుద్యోగులకు కొలువులు వస్తాయని యువత భావించిందన్నారు. దీంతో వారి ఉద్యోగాలు ఊడగొట్టి, ఉద్యోగాలు ఇచ్చే ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని పేర్కొన్నారు. 14 ఏళ్ల పాటు గ్రూప్–1 పరీక్షలు నిర్వహించలేదని మండిపడ్డారు.

**ఉద్యోగాలు ఇవ్వడం మా బాధ్యత**

గ్రూప్–1 ఉద్యోగ నియామకపత్రాలు ఇచ్చే సమయంలో కూడా కొంతమంది కోర్టుకు వెళ్లి కుట్రలు చేశారని, అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 60 వేల ఉద్యోగ నియామకపత్రాలు అందించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఉద్యోగాలు ఇవ్వడం తమకు బాధ్యత అని మీకు జీవితమని కొత్త ఉద్యోగులను ఉద్దేశించి అన్నారు. ప్రభుత్వ ఉద్యోగం అంటే జీతం తీసుకోవడం కాదు ఒక భావోద్వేగమని అభివర్ణించారు.

**రాబోయే రోజుల్లో ఉద్యోగ నోటిఫికేషన్లు వేస్తాం**

త్వరలోనే అన్ని ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని, యువత రాజకీయ నాయకుల ఉచ్చులో పడొద్దని సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగంలో మూడు దశలు గరం, నరం, భేషరం ఉంటాయంటా చమత్కరించారు. ఉద్యోగం వచ్చినప్పుడు ఉన్న గరం చివరి దశ వరకు ఉండాలన్నారు. తల్లిదండ్రులను సరిగా చూసుకోకపోతే ఉద్యోగుల జీతంలో 15 శాతం కోత విధిస్తామని సీఎం తెలిపారు. అత్తగారి ఇంటికి వెళ్లినా తల్లిదండ్రుల బాధ్య ఆడవాళ్లదే అని చెప్పారు. అత్తగారి ఇంటి నుంచి ఒత్తిడి ఉంటే తనకు చెప్పాలని, మీ జీతం నుంచి 15 శాతం మీ తల్లిదండ్రులకు ఇచ్చేస్తామన్నారు. తల్లిదండ్రులను సరిగ్గా చూసుకోనివారు సమాజంలో మానవ జన్మ ఎత్తడానికి అర్హులు కాదని పేర్కొన్నారు.



## పల్లె దవాఖాన ప్రారంభోత్సవం సర్పంచ్ ఆర్ల నాగరాజు

**టీ మీడియా, జనవరి 16, మంథని :**పల్లె దవాఖాన తో పల్లె ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని సూరయ్యపల్లి సర్పంచ్ ఆర్ల నాగరాజు అన్నారు. శుక్రవారం మండలంలోని సూరయ్యపల్లి గ్రామం లో పల్లె దవాఖాన ను గ్రామ ఉప సర్పంచ్ అరెల్లి సుచిత–వరుణ్ తో కలిసి సర్పంచ్ ఆర్ల నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో పల్లె దవాఖాన ఏర్పాటుకు సహకరించిన మంత్రి శ్రీధర్ బాబు, పీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు కు సర్పంచ్, ఉపసర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం వార్డు సభ్యులతో పాటు పంచాయతీ కార్యదర్శి జైపాల్, ఎంఎల్ హెచ్ పీ శ్రావణి, ఏఎన్ ఎం శ్వేత, ఆశ వర్కర్లు, మాజీ సర్పంచ్ ఆకుల కిరణ్, పెద్దపల్లి సోషల్ మీడియా ఇంచార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు రేపాక శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు జంజర్ల మల్లేష్, కాంగ్రెస్ నాయకులు ఆర్ల లింగయ్య, ఆర్ల జ్ఞాని, జంజర్ల గట్టయ్య, జంజర్ల రాజు, తాటి సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు చంద్రు, విజయ, ఎరుకల సురేష్, రావుల నాగేష్, సుదర్శన్, శివ కిషోర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## గృహ జ్యోతిని పిల్లల చదువులకు ఉపయోగించుకోండి

**టీ మీడియా, జనవరి 16, ముత్తారం:** గృహ జ్యోతి పథకంతో ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీని పిల్లల చదువులకు ఉపయోగించుకోవాలని మండలంలోని ఖమ్మంపల్లి, సీతంపేట, రామకృష్ణాపూర్ లలో ప్రజలకు అవగాహనలో మంథని ట్రాన్స్ కో సీనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రజా ప్రభుత్వం గృహ జ్యోతి పథకం ద్వారా నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తుందని, మీరు వాడిన బిల్లులను ప్రభుత్వం నేరుగా విద్యుత్ సంస్థకు చెల్లిస్తుందని, విద్యుత్ బిల్లుల ఖర్చు చేసే డబ్బులను పిల్లల చదువు, మీ ఆరోగ్యం, కుటుంబా అవసరాలకు ఉపయోగించుకొని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రంలో రూ. 52. 82. 498 కుటుంబాలు జీరో విద్యుత్ బిల్లులు ద్వారా లబ్ధి పొందారని, సుమారు మూడు కోట్ల 593 కోట్లు ప్రభుత్వం లబ్ధిదారుల పక్షాన విద్యుత్ సంస్థలకు డబ్బులు చెల్లించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మంపల్లి లైన్ మెన్ కుమారస్వామి, అసిస్టెంట్ లైన్ మెన్ రాజేష్, సిబ్బంది నాగరాజు నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## పండగ పూట విషాదం

**- ఇసుకపల్లి బీచ్‌లో నలుగురు గల్లంతు**



**టీ మీడియా, జనవరి 16, నెల్లూరు :** నెల్లూరు జిల్లాలో కనుమ పండగ రోజు తీవ్ర విషాదం నెలకొంది. అల్లూరు మండలం ఇసుకపల్లి బీచ్‌లో ఈతకెళ్లి నలుగురు యువకులు గల్లంతయ్యారు. గల్లంతైనవారు అల్లూరు పంచాయతీ ఎర్రగుంటకు చెందినవారిగా పోలీసులు గుర్తించారు. తీరానికి ఇద్దరి మృతదేహాలు కొట్టుకు రావడంతో బయటకు తీశారు. మిగిలిన ఇద్దరు యువకుల కోసం మత్స్యకారులు గాలింపు చర్యలను చేపట్టారు.ఇసుకపల్లి బీచ్ వద్ద సముద్రంలో గల్లంతైన విద్యార్థుల్లో ఈగ అమ్ములు (14) ఎర్రపుగుంట, ఈగ బాలకృష్ణ (15) ఎర్రపుగుంట, అభిషేక్ (16) ఇంటర్, ఇసుకపల్లి, గంధళ్ల సుధీర్ (15) ఇంటర్, చేజర్లకు చెందినవారిగా గుర్తించారు. ఇందులో అమ్ములు, బాలకృష్ణ మృతదేహాలను ఇప్పటికే వెలికి తీశారు. మరో ఇద్దరి కోసం మత్స్యకారులు, మెరైన్ పోలీసులు రంగంలోకి దిగి గాలింపు చేపట్టారు.

## సంక్రాంతి వేడుకల్లో కాలుష్య నిరసన




**టీ మీడియా, జనవరి 15,మేడ్చల్:**కాలుష్యానికి కారణమైన హెటిరో డ్రగ్స్ యూనిట్–1 పరిశ్రమను మూసివేయాలని డిమాండ్ చేస్తూ దోమడుగు గ్రామస్థులు సంక్రాంతిని వినూత్నంగా జరుపుకున్నారు. పండుగ సందర్భంగా ఇళ్ల ముంగిట్లో పరిశ్రమలు మూసివేయాలంటూ రంగవల్లులు వేసి నిరసన తెలిపారు. గ్రామమంతా నిరసన ముగ్గులు దర్శనమిస్తూ పరిశ్రమ మూసి గ్రామాన్ని కాపాడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**టీ మీడియా,జనవరి16, సింగరేణి (కారేపల్లి) :** సింగరేణి మండలం చీమలపాడు సబ్ స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తిమ్మారావుపేట ఏడిఈ .ఎండి యాసిన్ తెలిపారు. సబ్ స్టేషన్ మరమ్మతుల దృష్ట్యా చీమలపాడు సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 10:00 గంటల నుండి 12:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడిఈ లు తెలిపారు. కావున సబ్ స్టేషన్ పరిధిలో గల విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.



## సంబరంగా కనుమ వేడుకలు

**టీ మీడియా, జనవరి 15,మేడ్చల్:**సంక్రాంతి సంబరాల్లో భాగంగా కనుమ పండుగనాడు కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు బొంగునూరి కిశోర్ రెడ్డి పతంగులు ఎగరేసి సందడి చేశారు. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరితో కలిసి పతంగులు ఎగరేస్తూ పండుగ ఉత్సాహాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా ఆయన ప్రజలకు కనుమ శుభాకాంక్షలు తెలుపుతూ, మన సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు.ఈ కార్యక్రమం లో కుమార్, నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## చైనా మంజా యువకుడికి తీవ్ర గాయాలు

**-ఆసుపత్రికి తరలింపు**

**టీ మీడియా, జనవరి 16, సుల్తానాబాద్ :** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలో నిషేధిత చైనా మంజతో బైక్ పై వెళ్తున్న యువకుడికి తీవ్ర గాయాలు అయ్యాయి, ఎలిగేడు మండలం నారాయణపల్లి గ్రామానికి చెందిన కాసర్ల మహేందర్ అనే యువకుడు పెద్దపల్లిలో తన పనులు ముగించుకుని బైక్ పై హెల్మెట్ ధరించి స్వగ్రామమైన నారాయణపల్లికి పూసాల రోడ్డు మార్గంలో ప్రయాణిస్తుండగా అకస్మాత్తుగా చైనా మాంజా అతడికి తగిలింది.మాంజా బలంగా తగలడంతో అది హెల్మెట్ గ్లాస్‌పైకి ఎగసి మరీ ముక్కు, కనుబొమ్మ చివర తీవ్ర గాయాలు అయ్యాయి.ఈ ఘటనతో ఒక్కసారిగా భయాందోళనకు గురైన మహేందర్ ను స్థానికులు వెంటనే చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. అదృష్టవశాత్తు హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాపాయం తప్పిందని స్థానికులు తెలిపారు.. నిషేధిత చైనా మాంజా కారణంగా ఇలాంటి ప్రమాదాలు పెరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు...పోలీసులు వెంటనే స్పందించి చైనా మాంజా విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.



## బ్రహ్మోత్సవాలల్లో పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణ రావు

**టీ మీడియా, జనవరి 16, సుల్తానాబాద్** :పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామంలో శ్రీ.మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం నాగవెల్లి పట్నాల మహోత్సవ కార్యక్రమంలో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే విజయరమణా రావు ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు...



## టి మీడియా క్యాలండర్ ఆవిష్కరణ చేసిన డండి సురేష్

**టి మీడియా,జనవరి 16,ఖమ్మం రూరల్:**

మండలంలోని ఎదు లాపురం మున్సిపాలిటీ పరిధిలోఉన్న సిపిఐ ఆఫీస్ లో టీ మీడియా2026 క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దండి సురేష్, మండల నాయకులు దండి రంగారావు, అదేవిధంగా మండల నాయకులు వెంపటి రాము, చింతపల్లి గ్రామ పార్టీ నాయకులు తోట బిక్షం గారు మరియు పొన్నం ఉమేష్ గారు తదితరులు ఈ ఆవిష్కరణలో పాల్గొని 18వ తారీకు జరగబోయే సిపిఐ 100 సంవత్సరాల విజయోత్సవానికి టీ మీడియా కూడా సహకరించాలని కోరడం జరిగింది.



## పల్లె దవాఖానాలు ఆదరించండి

**-జూపడ లో ఎన్ సి డి వైద్య శిబిరం**

**తిరుమలాయపాలెం** :తిరుమలాయపాలెం మండలం జూపెడ గ్రామంలో ప్రజా ఆరోగ్యాన్ని ప్రజలకు ఆరోగ్య సేవలో అందించలేని సంకల్పంతో బీపీ షుగర్ పేషెంట్లకు వైద్య సేవలు అందించారు ఎన్ సి డి వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ వనవాసం నరేందర్ రెడ్డి ఎమ్ ల్ హెచ్ పి జ్యోత్స్న ఆధ్వర్యంలో జరగగా,గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభించింది.గ్రామీణ ప్రాంతాల్లో న్యాయమైన వైద్య సేవలు అందుబాటులోకి ఉండాలని ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో అనుభవించిన వైద్యంలో పాల్గొన్న రక్తసం పరీక్షలు బీపీ షుగర్ వంటి ఆరోగ్య పరిక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేయడంతో పాటు ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో నూతన సర్పంచి వనవాసం నరేందర్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. క్రమ ప్రజల ఆరోగ్యమే ప్రథమ మా లక్ష్యం అని పేర్కొంటూ పల్లె దవఖానాలు మరింతగా వినియోగించుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ వైద్య సేవలను సమర్థవంతంగా ప్రజలదాకా తీసుకెళ్లడమే తన బాధ్యతని భావిస్తున్నారని సర్పంచ్ తెలిపారు. ఎం ఎల్ హెచ్ పి జోష్నా" పల్లె దవఖానాలు గ్రామీణ ప్రజలకు వరం చిన్నచిన్న వ్యాధులకు పట్టణాలకు పరుగులు తీయకుండా గ్రామంలోనే చికిత్స పొందే అవకాశం ఉంది ప్రతి ఒక్కరు వీటిని ఆదరించే ఆరోగ్యకరమైన జీవనాన్ని బాటలు వేయాలని" అన్నారు. ఈ వైద్య శిబిరం జూపెడ గ్రామంలో ఆరోగ్య చైతన్యాన్ని మరింత పెంచిందని ఇలాంటి కార్యక్రమాలు కొనసాగితే గ్రామీణ ఆరోగ్య వ్యవస్థ మరింత బలపడుతుందని గ్రామ ప్రజల అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలోసర్పంచ్ వనవాసం, ఎం ఎల్ హెచ్ పి జ్యోత్స్న, ఏఎన్ఎం రాణి,ఎల్లమ్మ, ఉమా ఆశా వర్కర్, గ్రామస్తులు ఈ వైద్య శిబిరంలో పాల్గొని విజయవంతం చేసినారు.

## అభ్యర్థిత్వం కోసం దరఖాస్తు చేసుకోవాలి

**టీ మీడియా, జనవరి 15, ఆత్మకూరు** :తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ సూచన మేరకు వచ్చే పురపాలక ఎన్నికల సందర్భంగా ఆత్మకూర్ పురపాలిక లోని 10 వార్డులలో భాజపా నుండి పోటీ చేసేందుకు అభ్యర్థిత్వం ఆశిస్తున్న వారినుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని, పార్టీ అభ్యర్థిత్వం ఆశిస్తున్నా వారు నిర్దేశించిన దరఖాస్తు ఫారం ను ఈ నెల 15 వ తేదీలోపు పూర్తి చేసి దరఖాస్తు పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. దరఖాస్తు పత్రం కొరకు జిల్లా నాయకులు కే ఆనంద్ , సెల్:– 9912441144 ఆంజనేయులు ముద్దిరాజ్ సెల్:– 9701271722 ను సంప్రదించాలని కోరారు. ఇప్పటికే 10 వార్డుకు గాను 50 మంది నమోదు చేసుకున్నారని మాజీ పుర ఫ్లోర్ లీడర్ అశ్విన్ కుమార్, భాషా పట్టణ అధ్యక్షుడు మండ్ల సురేష్ ప్రధాన కార్యదర్శిలు పుల్లారి రమేష్, ఎంఏ సమద్, చంద్రశేఖర్లు తెలిపారు.



## హైమాక్స్ లైట్లు భూమి పూజ

**టీ మీడియా, జనవరి 16 ,ఆత్మకూరు :**నారాయణపేట జిల్లా, మక్తల్ నియోజకవర్గం, నర్వ మండలంలోని రాంపూర్ గ్రామంలోని మఠం దగ్గర,ఎల్లంపల్లి గ్రామంలో హైమాస్ట్ లైట్స్ కి భూమి పూజ చేసిన బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి.సర్పంచ్ ఎన్నికలలో భాగంగా ఎల్లంపల్లి గ్రామంలో బీజేపీ కార్యకర్తలు విజయం సాధిస్తే హైమాస్ట్ లైట్ వేయిస్తానని మాట ఇచ్చారు.అందుకనుగుణంగానే బీజేపీ కార్యకర్తలు సర్పంచ్, ఉపసర్పంచ్ గా విజయం సాధించడం, ఇచ్చిన మాట ప్రకారంగా హైమాస్ట్ లైట్ వేయడానికి భూమి పూజ చేసిన బీజేపీ నాయకులుఅదేవిదంగా రాంపూర్ మఠం పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ ప్రభులింగ మహారాజ్ కోరిక మేరకు మఠం దగ్గర హైమాస్ట్ లైట్ వేయడానికి స్వామి వారి సమక్షములో భూమి పూజ చేశారు. ఇట్టి కార్యక్రమంలో నూతనంగా సర్పంచ్ గా, ఉపసర్పంచ్ గా, వార్డు మెంబర్లు గా విజయం సాధించిన బీజేపీ కార్యకర్తలు, గెలవడానికి సహకరించిన సహచర మిత్రులు,రాంపూర్,ఎల్లంపల్లి, పెద్దకడమూర్ బీజేపీ నాయకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



## రోడ్ సేఫ్టీ అవేర్నెస్ కార్యక్రమం

**టీ మీడియా, జనవరి 15,మేడ్చల్:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక తీసుకున్నటువంటి అవేర్నెస్ ప్రోగ్రాంలో భాగంగా శనివారం గాజులరామారం మున్సిపల్ ఆఫీస్ లో రోడ్ సేఫ్టీ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గాజులరామారం డిప్యూటీ కమిషనర్ జిహెచ్ఎంసి మల్లారెడ్డి అడిషనల్ డీసీపీ కుత్బుల్లాపూర్ జోన్ శ్రీ పురుషోత్తం జీడిమెట్ల ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్ డిఐ ధనుంజయ్ జీడిమెట్ల ట్రాఫిక్ ఎస్ఐ సందీప్ పాల్గొనడం జరిగింది జిహెచ్ఎంసి ఎంప్లాయిస్ కి శని వారం అవగాహన రోడ్ సేఫ్టీ పై కలిగించడం జరిగింది అరేవ్ కార్యక్రమంలో భాగంగా 10 రోజుల షెడ్యూల్ ఇవ్వడం జరిగింది. ఈరోజు రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విభాగాలలో రోడ్ సేఫ్టీ అవగాహన కల్పించడం అనేది రెండో రోజు కార్యక్రమం దీంట్లో భాగంగా ఈ యొక్క కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. జిహెచ్ఎంసి ఎంప్లాయిస్ అందరికీ ఈ రోడ్ సేఫ్టీ పై అవగాహన కలిగించడం జరిగింది.

# హెటెరో డ్రగ్స్ మూసివేయాలి

## -టీపీజే ఏసీ డిమాండ్

**టీ మీడియా, జనవరి 15,మేడ్చల్:** దోమడుగు గ్రామంలోని నల్లకుంట చెరువును విషపూరితం చేస్తూ, ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్న హెటెరో డ్రగ్స్ (యూనిట్-1) పరిశ్రమను తక్షణమే మూసివేయాలని తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ సంగారెడ్డి జిల్లా చైర్మన్ వై. అశోక్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పండుగ పూట కూడా తమ ఉనికి కోసం, కాలుష్య రహిత భవిష్యత్తు కోసం దోమడుగు గ్రామ మహిళలు చేపట్టిన పోరాటం అత్యంత చైతన్యవంతమైనదని, వారి ఉద్యమ స్ఫూర్తికి అభినందనలు తెలుపుతున్నామని ఆయన పేర్కొన్నారు.

ప్రధానాంశాలు నిరూపితమైన కాలుష్యం ఐఐటీ హైదరాబాద్ మరియు పీసీబీ ల్యాబ్ నివేదికలు నల్లకుంట చెరువు గులాబీ రంగులోకి మారడానికి హెటెరో పరిశ్రమ నుండి విడుదలైన రసాయనాలే కారణమని శాస్త్రీయంగా ధృవీకరించాయి.

మొక్కుబడి ఆదేశాలు పీసీబీ తాజాగా జారీ చేసిన ఆదేశాలు కేవలం పరిశ్రమ లోపల చిన్నపాటి మరమ్మతులకు పరిమితమయ్యాయి. తీవ్రమైన పర్యావరణ విధ్వంసం చేసిన పరిశ్రమపై ాశీశ్రీశ్రీబ్వతీ్ాఖుఎం్ాతీఱఅఎఱజూ్శ్రీవ' ప్రకారం భారీ జరిమానా విధించకపోవడం, చెరువు శుద్ధికి స్పష్టమైన గడువు ఇవ్వకపోవడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. ప్రజారోగ్యంపై ప్రభావంగత 12 ఏళ్లుగా ఈ ప్రాంతంలో కాలుష్యం వల్ల క్యాన్సర్, గర్భాశయ సమస్యలు మరియు శ్వాసకోశ వ్యాధులు పెరుగుతున్నాయని బాధితులు మొరపెట్టుకుంటున్నా, ప్రభుత్వం కేవలం హెచ్చరికలకే పరిమితం కావడం దారుణమన్నారు.తక్షణ డిమాండ్లు హెటెరో డ్రగ్స్ యూనిట్-1 పరిశ్రమను శాశ్వతంగా మూసివేయాలి.

?కంపెనీ ఖర్చుతోనే నల్లకుంట చెరువును మరియు భూగర్భ జలాలను పూర్తిస్థాయిలో శుద్ధి చేయాలి.కాలుష్య బాధితులకు తగిన వైద్య సదుపాయాలు మరియు నష్టపరిహారం చెల్లించాలి.రాజకీయ అండదండలతో నిబంధనలను ఉల్లంఘిస్తున్న పరిశ్రమలపై అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం ఆపాలి. దోమడుగు గ్రామ ప్రజల పోరాటానికి టీపీజే ఏసీ అండగా ఉంటుంది. ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం" అని చైర్మన్ వై. అశోక్ కుమార్, కన్వీనర్ శ్రీధర్ మహేంద్ర, కో కన్వీనర్లు ఆర్. లక్ష్మి, ఏ. మానస, చంద్రా రెడ్డి హెచ్చరించారు.

# 20న బీజేపీ అధ్యక్షుడి ఎన్నిక

## - నితిన్ నబీన్ లాంఛనమే



**టీ మీడియా, జనవరి 16, ఢిల్లీ బ్యూరో :** నూతన జాతీయ అధ్యక్షుడిని భారతీయ జనతా పార్టీ ఈనెల 20న ప్రకటించనుంది. ఈ మేరకు పార్టీ నూతన అధ్యక్షుడి ఎన్నిక షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ పదవి కోసం ఈ నెల 19న నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపింది. జనవరి 20న కొత్త అధ్యక్షుడి పేరును ప్రకటించనున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు బీజేపీ రిటర్నింగ్ అధికారి కె.లక్ష్మణ్ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించారు.ఈనెల19న మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల మధ్య అభ్యర్థులు తమ నామినేషన్లు సమర్పించవచ్చని లక్ష్మణ్ తెలిపారు. తర్వాత నామినేషన్ల పరిశీలన చేపడతామన్నారు. అదేరోజు సాయంత్రం 5 నుంచి 6 గంటల మధ్య నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుందన్నారు. ఎక్కువ మంది అభ్యర్థులు ఉండి ఎన్నిక జరపాల్సి వస్తే జనవరి 20న పోలింగ్ నిర్వహించి విజేతను ప్రకటిస్తామని వివరించారు. ఈ ప్రక్రియంతా దిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో జరగనుందని తెలిపారు.

**నితిన్ నబీన్ ఏకగ్రీవం**

బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఇటీవల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన నితిన్ నబీన్ ఎన్నిక లాంఛనమే అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం బీజేపీ అధ్యక్షుడిగా ఉన్న జేపీ నడ్డా స్థానంలో నబీన్ బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉన్నట్లు సమాచారం. యువ నాయకత్వాన్ని తయారు చేసుకోవడడంలో భాగంగా నబీన్‌కు పార్టీ సారథ్య బాధ్యతలు అప్పగించే అవకాశాలు కన్పిస్తున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా వంటి అగ్రనేతల మద్దతు నితిన్ నబీన్‌కు ఉన్నట్లు తెలుస్తోంది.

**ఐదుసార్లు ఎమ్మెల్యేగా**

1980 మే 23న రాంచీలో జన్మించిన నబీన్ జన్మించారు. నబీన్‌సిన్హా విద్యాభ్యాసం దిల్లీలో పూర్తయింది. కాయస్థ సామాజికవర్గానికి చెందిన నబీన్ సిన్హాకు ఆర్?ఎస్?ఎస్? నేపథ్యం ఉంది. ఆయన తండ్రి నబీన్‌కిశోర్ ప్రసాద్ సిన్హా కూడా బిహార్?లో సీనియర్ బీజేపీ నేతగా గుర్తింపు పొందారు. 2005లో తండ్రి ఆకస్మిక మరణంతో నితిన్ 26 ఏళ్ల వయసులో రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. 2006లో జరిగిన ఉప ఎన్నికలో ఎమ్మెల్యేగా గెలిచారు. ఇక ఆ తర్వాత నుంచి ఓటమి చవిచూడలేదు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఛత్తీస్‌గఢ్ వ్యవహారాల ఇన్‌ఛార్జిగా పనిచేశారు. అక్కడ బీజేపీని అధికారంలోకి తేవడంలో కీలకంగా వ్యవహరించారు. గతేడాది జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బాంకీపుర్ నుంచి ఐదోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. నీతీశ్? సర్కార్?లో రెండు సార్లు మంత్రిగా కూడా పని చేశారు. బిహార్ నుంచి పార్టీలో ఆ స్థాయికి చేరిన తొలినేతగా నబీన్ గుర్తింపు సాధించారు. 2025 డిసెంబర్ 14న బీజేపీ వర్కింగ్ ప్రెసిడెంట్?గా నియమితులయ్యారు.

**ఎన్నికలే లక్ష్యం**

ఇదిలా ఉండగా కొత్త అధ్యక్షుడి పదవీ కాలం, భవిష్యత్ కార్యాచరణపై కూడా స్పష్టత వచ్చింది. సాధారణంగా అధ్యక్ష పదవీ కాలం మూడేళ్లు ఉంటుంది. దీని ప్రకారం, నితిన్ నబిన్ పదవీ కాలం జనవరి 2026 నుంచి ప్రారంభమై జనవరి 2029 వరకు ఉంటుంది. అయితే 2029లో లోక్ సభ ఎన్నికలు జరగనున్నాయి. ఆ ఎన్నికల దృష్ట్యా, ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఆయన పదవీ కాలాన్ని 2029 తర్వాత కూడా పొడిగించే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది. మరోవైపు ఈ ఏడాది బంగాల్, తమిళనాడు, కేరళ, అసోం, పుదుచ్చేరిలో ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు పార్టీ సన్నాహాల్లో నబిన్ నిమగ్నమై ఉన్నారు. తమిళనాడు అధికార పార్టీ డీఎంకేను ఎదుర్కొనేందుకు పార్టీ చేస్తున్న సన్నాహాలను సమీక్షించడానికి రాష్ట్రంలో కూడా సందర్శించారు. కాంగ్రెస్ నుంచి గట్టిపోటీని ఎదుర్కొనున్న అసోంలో కూడా పర్యటించారు. వచ్చే ఏడాదిలో ఉత్తర్?ప్రదేశ్, మణిపుర్, పంజాబ్, గోవా, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, గుజరాత్?లో ఎన్నికలు జరుగుతాయి.

# బకాయిలు ఇవ్వని గుజ్జు పరిశ్రమలు

## నిరాశలో మామిడి రైతులు



**టీ మీడియా, జనవరి 16, ఉమ్మడి చిత్తూరు :** ఉమ్మడి చిత్తూరు జిల్లా మామిడి రైతులకు ఈ ఏడాది సంక్రాంతి కరవైంది. గతేడాది గుజ్జు పరిశ్రమలకు సరఫరా చేసిన తోతాపురి కాయల నగదు నేటికీ చాలా మందికి జమ కాలేదు. తాము ప్రకటించిన మద్దతు ధరకు సంబంధించిన మొత్తాన్ని ప్రభుత్వం ఎప్పుడో ఖాతాల్లో జమ చేయగా గుజ్జు పరిశ్రమలు మాత్రం తామివ్వాల్సిన సొమ్మును ఇవ్వకుండా కాలం వెళ్లదీస్తున్నాయి. దీంతో రైతులు నిరాశలో కూరుకుపోయారు.

**సీఎం సమీక్ష**

జిల్లాలో గతేడాది తోతాపురి దిగుబడి 5.5 లక్షల టన్నుల వరకు వచ్చింది. సీజన్ ప్రారంభం కాగానే పరిశ్రమల యాజమానులు సిండికేట్ అయి టన్ను సుమారు 4 వేలకు కొనుగోలు చేశారు. దీంతో ప్రభుత్వం రంగంలోకి దిగి, చొరవ తీసుకొని టన్నుకు రూ. 4 వేలు ప్రోత్సాహక ధరను ప్రకటించి పరిశ్రమల నుంచి మరో రూ. 8 వేలు ఇవ్వాలని ఆదేశించింది. స్వయంగా సీఎం చంద్రబాబు, వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి పలుమార్లు దీనిపై సమీక్షించారు.

సీఎం నిర్వహించిన సమీక్షలో రూ.8 వేలు వరకు ఇస్తామని నాడు అంగీకరించిన పరిశ్రమలు ఆపై చేతులెత్తేశాయి. ప్రభుత్వం ప్రకటించిన ప్రోత్సాహక ధరకు సంబంధించిన దాదాపు రూ. 180 కోట్లను రెండు నెలల వ్యవధిలోనే జమ చేయించారు. కానీ గుజ్జు పరిశ్రమలు రైతులకు నెలల తరబడి డబ్బులు ఇవ్వకపోగా ఒక్కో పరిశ్రమ ఒక్కో విధంగా రైతులకు ధరను చెల్లిస్తున్నాయి. అప్పటికే ఆలస్యం కావడంతో రైతులు చేసేదేమీ లేక వచ్చినకాడికి తీసుకుంటున్నారు.ప్రభుత్వం ధరల మద్దతు పథకాల ద్వారా మామిడి రైతులకు టన్నుకు సుమారు రూ.4 వేలు సబ్సిడీని నేరుగా బ్యాంక్ ఖాతాల్లో జమ చేయాల్సి ఉంది.టన్ను రూ.8 వేలకు కొనుగోలు చేయాలని ప్రభుత్వం పల్ప్ యూనిట్లను, పరిశ్రమలను ఆదేశించింది. ధరల వ్యత్యాసం కింద టన్నుకు సుమారు రూ.4 వేలు సబ్సిడీని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తాయి.నిల్వ సామర్థ్య పరిమితులు, స్థానిక సమస్యలు, మార్కెట్‌లో ఎదురవుతున్న ఒత్తిడి వల్ల రైతులు పూర్తి ప్రయోజనాలు పొందలేకపోతున్నారు.ప్రభుత్వం నిర్ణయించినట్లు టన్నుకు రూ.8 వేలు ఇస్తామని పల్ప్ యూనిట్లు అప్పుడు అంగీకరించినా ప్రస్తుతం టన్నుకు రూ.6 వేలు, అంతకంటే తక్కువే ఇచ్చాయి.

**తీవ్ర ఆందోళన చెందుతున్న రైతులు**

ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా సుమారు 11 పరిశ్రములుండగా నాలుగు కంపెనీలు మాత్రమే పూర్తిస్థాయిలో రైతులకు డబ్బులు జమ చేశాయి. చిత్తూరు జిల్లాలోని నాలుగు పరిశ్రమలు మాత్రమే చెల్లించగా, అటు తిరుపతి జిల్లాలోని ఏ పరిశ్రమ కూడా రైతులకు నగదు జమ చేయలేదు. మరో 22 పరిశ్రమలు 30 నుంచి 40 శాతం మంది రైతులకు నగదు చెల్లించాయి. సుమారు 15 పరిశ్రమలు ఒక్క రూపాయి కూడా వారికి ఇవ్వలేదు. మరికొన్ని టన్నుకు ఇవ్వాల్సిన 8 వేల రూపాయల బదులు 3 వేల నుంచి 4 వేల రూపాయలు మాత్రమే రైతులకు జమ చేస్తున్నాయి. వచ్చే సీజన్‌కు రైతులకు పెట్టుబడులు అవసరమైనా పూర్తిస్థాయిలో చెల్లింపులు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకుని గుజ్జు పరిశ్రమల నుంచి త్వరగా తమ డబ్బులు ఇప్పించాలని రైతులు కోరుతున్నారు."రూ. 8లు ఇస్తామని చెప్పి ఇవ్వడం లేదు. మంత్రులందరి దగ్గరకు వెళ్లాం. రూ.4 లు పట్టుకుని రూ.4లు ఇచ్చారు. గుజ్జు పరిశ్రమకు మామిడికాయలు తరలించాం. ప్రభుత్వం డబ్బులు చెల్లించగా, ఈ రోజు వరకు గుజ్జు పరిశ్రమలు నగదు చెల్లించలేదు. ఫ్యాక్టరీ వాళ్లు ఇష్టమొచ్చినట్లు ఇస్తున్నారే తప్ప, ప్రభుత్వం చెప్పినవిధంగా చెల్లించడం లేదు.

# నోట్ల కట్టల కేసులో పిటిషన్ సుప్రీంకోర్టులో జస్టిస్ యశ్వంత్ వర్మకు చుక్కెదురు



**టీ మీడియా, జనవరి 16, ఢిల్లీ బ్యూరో :** అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తనపై ఉన్న అవినీతి ఆరోపణలపై పార్లమెంటరీ ప్యానెల్ చేపడుతున్న దర్యాప్తు చట్టబద్ధతను సవాల్ చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం శుక్రవారం కొట్టివేసింది. అలాగే లోక్‌సభ స్పీకర్ ఆయనను తొలగించాలంటూ వచ్చిన అభిశంసన తీర్మానాన్ని స్వీకరించడం సరైనదేనని స్పష్టం చేసింది.జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఎస్‌సీ శర్మలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. జనవరి 8న వాదనలు ముగించిన ధర్మాసనం తీర్పును రిజర్వ్‌లో ఉంచగా, శుక్రవారం ఉదయం ప్రకటించింది. జస్టిస్ వర్మ వాదనలను తోసిపుచ్చుతూ, పార్లమెంటరీ ప్రక్రియలో లోక్‌సభ స్పీకర్ తీసుకున్న చర్యల్లో ఎలాంటి అక్రమం లేదని కోర్టు తేల్చి చెప్పింది.

**కేసు నేపథ్యం ఇలా!**

గత ఏడాది మార్చి 14వ తేదీన న్యూఢిల్లీలోని జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం జరిగింది. ఆ ఘటన తర్వాత అక్కడ భారీ మొత్తంలో కాలిపోయిన నోట్ల కట్టలు బయటపడటం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆ వ్యవహారం వెలుగులోకి రావడంతో ఆయనపై అవినీతి ఆరోపణలు వచ్చాయి. దాంతో అప్పట్లో దిల్లీ హైకోర్టులో పనిచేస్తున్న జస్టిస్ వర్మను తిరిగి అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేశారు.

**జస్టిస్ వర్మపై వచ్చిన ఆరోపణలు నిజమనేని!**

ఈ ఘటనపై అప్పటి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా అంతర్గత విచారణకు ఆదేశించారు. పంజాబ్- హరియాణా హైకోర్టు చీఫ్ జస్టిస్ షీల్ నాగు, హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ జీఎస్ సందవాలియా, కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనూ శివరామన్‌లతో కూడిన ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ మే 4వ తేదీన తన నివేదికను సమర్పిస్తూ జస్టిస్ వర్మపై వచ్చిన ఆరోపణలు నిజమని, ఆయన ప్రవర్తన న్యాయవృత్తికి విరుద్ధమని తేల్చింది.

**విచారణ కమిటీ ఏర్పాటు**

అయితే ఆ నివేదిక తర్వాత కూడా జస్టిస్ వర్మ రాజీనామా చేయలేదు. దీంతో అప్పటి సీజేఐ నివేదికను, జస్టిస్ వర్మ ఇచ్చిన వివరణను రాష్ట్రపతి, ప్రధానమంత్రి వద్దకు పంపించారు. దాంతో ఆయనపై అభిశంసన ప్రక్రియకు బాట పడింది. అనంతరం ఆగస్టు 12వ తేదీన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, జస్టిస్ యశ్వంత్? వర్మను తొలగించాలంటూ వచ్చిన తీర్మానాన్ని స్వీకరించారు. అలాగే సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరవింద్ కుమార్, మద్రాస్ హైకోర్టు చీఫ్ జస్టిస్ మణీంద్ర మోహన్ శ్రీవాస్తవ, సీనియర్ న్యాయవాది బీవీ ఆచార్యలతో కూడిన విచారణ కమిటీని ఏర్పాటు చేశారు.

**సుప్రీంకోర్టుకు యశ్వంత్ వర్మ**

అయితే మొత్తం ప్రక్రియను సవాల్ చేస్తూ జస్టిస్ వర్మ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. జడ్జెస్ (ఇంక్వైరీ) చట్టం--1968 ప్రకారం స్పీకర్‌కు ఆ విధంగా కమిటీ ఏర్పాటు చేసే అధికారం లేదని, రాజ్యసభలో ఇలాంటి తీర్మానం తిరస్కరణకు గురైన నేపథ్యంలో లోక్‌సభ చర్యలు చెల్లవని ఆయన వాదించారు. అలాగే రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌కు తీర్మానాన్ని తిరస్కరించే అధికారం లేదని పేర్కొన్నారు.

**విచారణ కమిటీ చట్టబద్ధంగానే ఉందన్న న్యాయస్థానం**

అయితే సుప్రీంకోర్టు జస్టిస్ వర్మ వాదనలను అంగీకరించలేదు. అధ్యక్షుడు లేని సమయంలో ఉపాధ్యక్షుడు బాధ్యతలు నిర్వర్తించగలిగినట్టే, ఛైర్మన్ లేనప్పుడు డిప్యూటీ ఛైర్మన్ కూడా అధికారాలు వినియోగించవచ్చని ధర్మాసనం స్పష్టం చేసింది. అలాగే స్పీకర్ ఏర్పాటు చేసిన విచారణ కమిటీ చట్టబద్ధంగానే ఉందని తేల్చింది. ఈ తీర్పుతో జస్టిస్ యశ్వంత్ వర్మపై పార్లమెంటరీ ప్యానెల్ దర్యాప్తు కొనసాగేందుకు మార్గం సుగమమైంది.



## ఇదే స్పీకర్ కు చివరి అవకాశం..

### -సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

**టి మీడియా, జనవరి16,ఢిల్లీ బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసుపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌కు ఇదే చివరి అవకాశం అంటూ కోర్టు స్పష్టమైన హెచ్చరికలు చేసింది. ఇప్పటికే తగినంత సమయం ఇచ్చామని, ఈలోపే నిర్ణయం తీసుకోవాల్సి ఉండేదని ధర్మాసనం పేర్కొంది. ఇకపై కూడా నిర్ణయం తీసుకోకుండా ఆలస్యం చేస్తే తగిన పరిణామాలు తప్పవని సుప్రీంకోర్టు స్పీకర్‌కు హెచ్చరించింది. మిగిలిన ముగ్గురు ఎమ్మెల్యేలపై వెంటనే నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు ఆదేశించింది.కోర్టు సూచనల ప్రకారం రెండు వారాల్లో ముగ్గురు ఎమ్మెల్యేలపై తీసుకున్న చర్యల వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలి. ఈ కేసులపై రెండు వారాల తర్వాత తదుపరి విచారణ జరగనుంది. ఈ సందర్భంగా స్పీకర్ తరపు న్యాయవాదులు, మిగిలిన ముగ్గురు ఎమ్మెల్యేలపై విచారణ పూర్తి చేయడానికి నాలుగు వారాల సమయం కోరారు. దీనిపై స్పందించిన సుప్రీంకోర్టు రెండు వారాల్లో స్పష్టమైన వివరాలు అందిస్తే, అవసరమైతే నాలుగు వారాల సమయం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేసింది.



## ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

### జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

**టీ మీడియా ,జనవరి16, సింగరేణి (కారేపల్లి):** ఐద్వా ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గురువారం కారేపల్లి మండల మాణిక్యారంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అమరజీవి కామ్రేడ్ రేపాకుల లాలయ్య స్మారకంగా ముగ్గులు, తాడులాగుడు(టగ్గాపోర్), చెంచా ఆట, కుర్చీ ఆట వంటి క్రీడలను నిర్వహించారు. పోటీల ప్రారంభ సూచికంగా ఐద్వా, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, డివైఎఫ్ఐ జెండాలను ఎగరవేసినారు. ఈసందర్భంగా ఐద్వా వైరా డివిజన్ అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావులు మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఈనెల 25 నుండి 28 తేదిలలో ఐద్వా 14 వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలన్నారు. మహిళల హక్కుల, సమస్యలపై ఐద్వా నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. సమాజంలో సగ భాగం ఉన్న మహిళలు తమ శక్తిని ప్రపంచానికి చాటాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో నాయకులు కరపటి సీతారాములు, వడ్డూరి వీరబాబు, పోతర్ల నాగేశ్వరరావు, మేకల స్వరూపరాణి, టాకూరి లక్ష్మి, లావణ్య, మౌనిక, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దవాఖాన ఏర్పాటుపై కసరత్తు

### డిఎంహెచ్ ఓ సుజాత పర్యవేక్షణ

**టీమీడియా,జనవరి16,వెల్గటూర్ :** మండలంలోని కిషన్ రావుపేట గ్రామంలో పల్లె దవాఖాన ఏర్పాటుకు ముమ్మరంగా కసరత్తు చేస్తున్నావైద్యఅధికారులు. గ్రామంలో దవాఖానను ప్రారంభించాలంటూ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలోగ్రామ సర్పంచ్,కుమ్మరి సునీతవెంకటేష్,పాలకవర్గం సభ్యులు'ప్రజావాణి'లో జిల్లా కలెక్టర్‌కువినతిపత్రంఅందజేశారు. దీనిపై తక్షణమే స్పందించిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్,గ్రామంలోని పరిస్థితులనుక్షేత్రస్థాయిలోపరిశీలించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారినికిడిఎంహెచ్ఓఆదేశించారు. కలెక్టర్ఆదేశాలమేరకుడిఎంహెచ్ఓ, సుజాతకిషన్రావుపేట గ్రామాన్నిసందర్శించారు. పల్లెదవాఖాన ఏర్పాటుకు ఉద్దేశించిన భవనాన్ని, సౌకర్యాలను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ ఓ సుజాత మాట్లాడుతూ.. త్వరలోనే సమగ్రని వేదికనుకలెక్టర్‌కుఅందజేస్తామని, దవాఖానప్రారంభానిక ి అవసరమైనచర్యలుతీసుకుం టామనిహామీఇచ్చారు. ఈకార్యక్రమంలోజిల్లాఆ రోగ్యశాఖడిపిఎంరాజేందర్, సిహెచ్ఓజగన్నాథం,ఎంఎల్హెచ్పి, లువిద్యారాణి,వనితపాల్గొన్నారు. గ్రామపాలకవర్గంనుంచిసర్పం చ్కుమ్మరిసునీతవెంకటేష్, ఉపసర ్పంచ్అల్లునూరిసతీష్,వార్డు మెంబర్ ఎట్టం నర్సయ్య, పంచాయతీ కార్యదర్శి కృష్ణారెడ్డి,కారోబార్ మధుకర్,ఆశా కార్యకర్తలు వజ్ర,జమున మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## మెట్రో ఫేజ్-2.. సీఎం రేవంత్‌కు కిషన్ రెడ్డి లేఖ

**టీ మీడియా, జనవరి 16, హైదరాబాద్ బ్యూరో :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. హైదరాబాద్ మెట్రో రెండో దశ పనుల పురోగతిపై సీఎంకు లేఖ రాశారు. మెట్రో రెండో దశపై కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్తో చర్చించినట్లు కిషన్ రెడ్డి పేర్కొన్నారు. మెట్రో తొలిదశను ప్రభుత్వం టేకోవర్ చేసుకోవాలని చెప్పినట్లు సూచించారు.టేకోవర్ ఒప్పందాలు, లావాదేవీలు పూర్తి కావాలని చెప్పారన్నారు. అనంతరం రెండోదశపైకేంద్రం చర్యలు చేపడుతుందని చెప్పారని కేంద్రమంత్రి వెల్లడించారు. కేంద్రం ఇప్పటికే మెట్రో రెండో దశకు అంగీకరించినట్లు ఖట్టర్ తెలిపారని ఆయన సూచించారు. మెట్రో రెండో దశపై కమిటీ ఏర్పాటుకు నిర్ణయించారని చెప్పారని వివరించారు. కమిటీలో ఇద్దరు అధికారుల పేర్లను తెలంగాణ రాష్ట్రం వెంటనే ప్రతిపాదించారని కిషన్ రెడ్డి చెప్పారు. ఎల్ అండ్ టీ నుంచి మెట్రోను రాష్ట్రప్రభుత్వం సాధీనం చేసుకోవాలన్నారు. అనంతరం మెట్రో రెండో దశ ప్రతిపాదనలు కేంద్రానికి పంపాలని తెలిపారు.



## నాణ్యతాలోపాల్లో

ఖమ్మం జిల్లాలో 3ప్యాకేజీలు, ఏపీలోని పూర్వపు పశ్చిమ గోదావరి జిల్లాలో 2 ప్యాకేజీల కింద ఈ పనులు చేపట్టారు. జంగారెడ్డిగూడెం నుంచి వైరా మండలం సోమవరం వరకు రహదారి పనులు పూర్తయ్యాయి . జంగారెడ్డిగూడెం నుంచి దేవరపల్లి వరకు సుమారు 25కి.మీ మేర రహదారి నిర్మించాల్సి ఉంది. ఖమ్మం సమీపంలోని ధంసలాపురం వద్ద రైల్వే క్రాసింగ్ బ్రిడ్జి పనులు, మున్నేరుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈ పనులు జనవరి నెలాఖరుకల్లా పూర్తవుతాయని అధికారులు చెబుతున్నా కొంత ఆలసమ్యమయ్యే పరిస్థితి ఉంది. ఉగాది నాటికే పూర్తీ చేసి వాహనాలను ఆరోడ్డు పై నడిపించనున్నారు .. త్వరగా పూర్తిచేసి వాహనాల రాకపోకలు సాగించాలని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు ,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులను ,కాంట్రాక్టర్ ను ఆదేశించారు ా దీంతో ఖమ్మం సమీపంలో మున్నేరు పై జంగారెడ్డిగూడెం వద్ద ఫారెస్ట్ భూముల క్లియరెన్స్ వల్ల కొంత ఆలస్యం అయింది . సంక్రాంతి నుంచి గ్రీన్ ఫీల్డ్ హైవే పై పాక్షికంగా రాకపోకలు సాగించేందుకు అనుమతి ఇచ్చారు .దీంతో ఈ రహదారిపై వాహనాల రాకపోకలు ప్రారంభం అయ్యాయి . అయితే పేరుకే గ్రీన్ ఫీల్డ్ రహదారిగా ఉంది . టు వీలర్స్ ట్రాక్టర్లు , ఆటోలు నిషేధం ఉన్నప్పటికీ రోడ్ పై టు వీలర్స్ కనిపించాయి..కొన్ని చోట్ల రోడ్ కు ఒకవైపునే వాహనాలు రాకపోకలు సాగుతున్నాయి ..ఇంకా టోల్ ప్లాజాలు ప్రారంభం కాలేదు ..ఖమ్మం -సూర్యాపేట రోడ్ తో పోలిస్తే కొంచం ఇరుకుగా ఉన్నట్లు కనిపిస్తుంది ాఇక రోడ్ నాణ్యత సరిగాలేదని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

**పొగమంచు వల్ల ప్రమాదాలు**

పొగమంచు , వాహనాలు ఎదురుగా వచ్చే ట్రాఫిక్‌ను గమనించకపోవడం వంటి కారణాల వల్ల ప్రమాదాలు జరిగాయని ప్రాథమిక నివేదికలు సూచిస్తున్నాయి. గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి మీదుగా హైదరాబాద్ వెళ్తున్న 2 కార్లు ఎదురుగా వస్తున్న లారీ టాంకర్‌ను గమనించకపోవడంతో ప్రమాదం జరిగింది.లారీ, కార్లు ఒకదాన్ని ఒకటి ఢీకొన్నాయి. ఈ ఘటనలో ముందు కారులో ఉన్న ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. అలాగే వెనక కారులో ఉన్న వారికి స్వల్ప గాయాలయ్యాయి. ఇదే గ్రీన్‌ఫీల్డ్ హైవేపై వైరా, తల్లాడ మధ్యలో రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొనడంతో మరో ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి.

## చివరి యుద్ధానికి

సుక్మా జిల్లా నిమ్మలగూడెం (భద్రాద్రి జిల్లా చర్ల మండలం శివారు 24 కిలోమీటర్ల దూరం) గ్రామానికి చెందిన పాపారావు డీకేఎస్?జడ్?సీఎం (దండకారణ్యం స్పెషల్? జోనల్ కమిటీ సభ్యుడు) నుంచి పశ్చిమ బస్తర్ డివిజన్?కు కార్యదర్శిగా ఎదిగాడు. నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్?లో కీలకంగా వ్యవహరించే డీఆర్?జీ (డిస్ట్రిక్ట్ రిజర్వ్? గార్డ్?) పాపారావును లక్ష్యంగా ఎంచుకుంది. పార్టీలో అత్యంత కీలకమైన బార్సె దేవా సహా అనేకమంది మావోయిస్టులు లొంగిపోయిన విషయం తెలిసిందే. అయినా మావోయిస్టు పార్టీకి చివరి అస్త్రంగా, వెన్నుదన్నుగా నిలుస్తున్న పాపారావుపైనే పడింది.

**నిఘా వర్గాల అంచనా ప్రకారం**

ఛత్తీస్?గఢ్? అడవుల్లో మావోయిస్టులు సంచరించే బీజాపూర్ జిల్లాలో ఇప్పటి వరకు యుద్ధ తంత్రంలో ఆరితేరినవారు సుమారు వంద మందికి పైగా చురుకైన మావోయిస్టులు ఉన్నట్లు నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి. వీరిలో పాపారావు అత్యంత కీలకమైన నాయకుడు. ఈయనను అత్యంత ప్రమాదకరమైన, ప్రతిభావంతమైన వ్యక్తిగా పరిగణిస్తున్నాయి. బలగాలతో దాగుడు మూతలు ఆడుతూ దట్టమైన అడవులు, స్థానిక నెట్?వర్క్, తన పదునైన వ్యూహాలతో పాపారావు నిత్యం తప్పించుకుంటున్నాడు.

**ప్రధాన దాడుల్లో సూత్రధారి**

అతడిని బంధించేందుకు బలగాలు ఉన్నతస్థాయి వ్యూహాలతో అడుగులు వేస్తున్నాయి. దశాబ్దాలుగా మావోయిస్టులకు పెట్టని కోటగా మారిన బీజాపూర్ జిల్లాలో ఇతడు చురుగ్గా ఉన్నాడని, అనేక ప్రధాన దాడుల్లో సూత్రధారి అని చెబుతున్నాయి. కుత్రు - బెద్రే రోడ్డులో జరిగిన ఐఈడీ పేలుడుకు ప్లాన్ చేసింది పాపారావు అని పేర్కొంటున్నాయి. అనేక మంది జవాన్ల మృతికి కారకుడు అని స్పష్టం చేస్తున్నాయి. ఇతడిపై రూ. 50 లక్షల రివార్డు ప్రకటించారు.

**31 వరకే గడువు**

పాపారావు లొంగిపోవడానికి భద్రతా బలగాలు ఈ నెల 31 వరకు గడువును నిర్దేశించినట్లుగా తెలుస్తోంది. ఈలోగా లొంగిపోకుండా ఉంటే సంయుక్త ఆపరేషన్? తప్పదనే సంకేతాలు ఇస్తున్నాయి. బలగాలు నిర్దేశించిన గడువు మరో 16 రోజుల్లో ముగుస్తుంది. మావోయిస్టు పార్టీ చీఫ్? దేవ్?జీ, మల్లా రాజిరెడ్డి ఎలియాస్? సంగ్రామ్?, గణపతి వంటి వారి లొంగుబాటు లేదా ఎన్?కౌంటర్?లతో బస్తర్?ను నక్సల్స్ రహితంగా ప్రకటించేలా భద్రతా బలగాలు సన్నాహాలు చేస్తున్నాయి.

**అజ్ఞాతంలో 52 మంది**

కాగా ఈ ఉద్యమంలో చేరి వివిధ కారణాలతో అజ్ఞాతంలోకి వెళ్లిన మావోయిస్టు కేడర్? ఆచూకి ఇప్పటికీ దొరకలేదు. ఒక్క మన రాష్ట్రం నుంచే ఇలా 35 మంది జాడ తెలియకుండా పోయింది. పక్కా సమాచారంతో నిఘా వర్గాలు ఈ లెక్కను తేల్చాయి. ఉద్యమంలో వివిధ హోదాల్లో పని చేసిన వీరందరినీ ఇప్పటి వరకూ ఎక్కడున్నారనే విషయంపై స్పష్టత లేకుండా పోయింది.ఏదైనా బలమన కారణంతో అజ్ఞాతంలోకి వెళ్లడం వేరు. కానీ అజ్ఞాతంలో ఉంటూ ఆచూకీ లేకుండా పోవడం మాత్రం అరుదైన అంశమే. మావోయిస్టుల లొంగుబాట్ల నేపథ్యంలో కీలక నేతలు అజ్ఞాతంలోకి వెళ్లడం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మన రాష్ట్రం నుంచి 52 మంది ప్రస్తుతం అజ్ఞాతంలో ఉన్నట్లు తెలంగాణ నిఘావర్గాలు పేర్కొన్నాయి. వీరిలో 17 మంది మాత్రం ఇప్పటికీ మావోయిస్టు పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా ఉన్నట్లు గుర్తించినా, మిగిలిన 35 మంది ఆచూకీపై స్పష్టత లేనట్లు వెల్లడైంది. తాజాగా లొంగిపోయిన మావోయిస్టులను ప్రశ్నించిన అనంతరం నిఘా వర్గాలు ఈ నిర్ధారణకు వచ్చాయి. ఆపరేషన్ కగార్ అంతిమ దశకు చేరుకుంటున్న నేపథ్యంలో అలాంటి వారి వివరాలతో కూడిన నివేదికను తాజాగా నిఘా వర్గాలు రూపొందించాయి.




## అభ్యర్థిత్వం కోసం దరఖాస్తు చేసుకోవాలి

**టీ మీడియా, జనవరి 15, ఆత్మకూరు** :తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ సూచన మేరకు వచ్చే పురపాలక ఎన్నికల సందర్భంగా ఆత్మకూర్ పురపాలిక లోని 10 వార్డులలో భాజపా నుండి పోటీ చేసేందుకు అభ్యర్థిత్వం ఆశిస్తున్న వారినుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని, పార్టీ అభ్యర్థిత్వం ఆశిస్తున్నా వారు నిర్దేశించిన దరఖాస్తు ఫారం ను ఈ నెల 15 వ తేదీలోపు పూర్తి చేసి దరఖాస్తు పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. దరఖాస్తు పత్రం కొరకు జిల్లా నాయకులు కే ఆనంద్ , సెల్:- 9912441144 ఆంజనేయులు ముద్దిరాజ్ సెల్:- 9701271722 ను సంప్రదించాలని కోరారు. ఇప్పటికే 10 వార్డుకు గాను 50 మంది నమోదు చేసుకున్నారని మాజీ పుర ఫ్లోర్ లీడర్ అశ్విన్ కుమార్, భాషా పట్టణ అధ్యక్షుడు మండ్ల సురేష్ ప్రధాన కార్యదర్శిలు పుల్లారి రమేష్, ఎంఏ సమద్, చంద్రశేఖర్లు తెలిపారు.

### ప్రధానిని కలిస్తే

పొనకల్ చేరుకున్న సీఎం గోదావరి నదిపై నిర్మించిన సదర్మాట్ బ్యారేజీని ప్రారంభించారు. సీఎం వెంట మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్?, అనిల్ ?కుమార్ జాదవ్, వెడ్మ బొజ్జు, సుదర్శన్ రెడ్డి, కల్వకుంట్ల సంజయ్, ఏలేటి మహేశ్వర్ రెడ్డిలు? ఉన్నారు.బీఆర్ఎస్ పార్టీ చేసిన తప్పిదాల వల్లే గోదావరి నీళ్లలో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని నీటిపారుదల శాఖ మంత్రి విమర్శించారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టును పూర్తి చేయకుండా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు బీఆర్ఎస్? ప్రభుత్వం అన్యాయం చేసిందని ధ్వజమెత్తారు. ప్రస్తుతం దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఎక్కువ వరి పంట పండించిందని పేర్కొన్నారు. మిగిలిన సాగునీటి ప్రాజెక్టులను త్వరలో పూర్తి చేస్తామని వెల్లడించారు. స్థానిక ఎమ్మెల్యే కోరినట్లు ప్యాకేజీ 27 భూ సేకరణ కోసం రూ.97 కోట్లు ఖర్చు చేస్తామన్నారు. లక్ష ఎకరాలను సాగులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ నిర్లక్ష్యం వల్లే ఏపీ ప్రభుత్వం పోలవరం-నల్లమలసాగర్ ప్రాజెక్టు గురించి మాట్లాడుతుందని దానికి తాము పూర్తిగా వ్యతిరేకమన్నారు. ఆ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో కూడా పోరాడుతున్నట్లు తెలిపారు.



## శాశ్వత అన్నదానానికి 50వేల వితరణ

- బాబా ఆలయంలో మకర సంక్రాంతి వేడుకలు

**టీ మీడియా, జనవరి 15, భద్రాచలం**

భద్రాచలం పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలోని నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి భద్రాచలం పట్టణానికి చెందిన పరిటాల శ్రీలక్ష్మి కుటుంబ సభ్యులు 50వేల రూపాయలను విరాళంగా అందించారు. ఈ సందర్భంగా విరాళాన్ని అందించిన దాత కుటుంబ సభ్యులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి బాబా జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ దాత అందించిన విరాళాన్ని బ్యాంకులో పిక్స్ డిపాజిట్ చేస్తామని ఆ సొమ్ము పై వచ్చిన వడ్డీతో దాత కోరిన రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. భద్రాచలం పట్టణంలోని కాలేజీ సెంటర్లో ఉన్నటువంటి షిర్డీ సాయిబాబా ఆలయం దాతల సహకారంతో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కొమ్మనపల్లి ఆదినారాయణ తోపాటు ఆలయ వైస్ చైర్మన్ మాగంటి శ్రీనివాస్ వరప్రసాద్ కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

**బాబా ఆలయంలో మకర సంక్రాంతి వేడుకలు**

భద్రాచలం శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో మకర సంక్రాంతి వేడుకలు అంగరంగ వైభవంగా సంప్రదాయపద్ధంగా నిర్వహించారు. వేకువజామున బాబా వారికి ఉదయం 5:15 నిమిషాలకు కాగలహారితితో స్వామివారిని మేల్కొలిపిన ఆలయ అర్చకులు శ్రీరామ్ శర్మ బాబా వారికి విశేష పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. సంక్రమణం సందర్భంగా బాబా ఆలయంలో కొలువై ఉన్న శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి ప్రత్యేక పంచామృత అభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయాన్ని మొత్తం పుష్పాలతో అలంకరించి స్వామివారి ఆస్థాన ఆభరణాలతో అలంకరింపజేసి భక్తులకు దర్శన అవకాశాన్ని కల్పించారు. బాబా వారి ఆలయానికి వచ్చిన భక్తులందరికీ స్వామి వారి తీర్థప్రసాదాలతో పాటు అన్నదాన అవకాశాన్ని కల్పించారు.

### సంక్రాంతి సంబరాలు

**మండల దశాబ్ది ఉత్సవాల్లో తాటి**

**టీ మీడియా, జనవరి 15, అన్నపురెడ్డిపల్లి**

సంక్రాంతి అంటే పల్లెల్లో గంగిరెద్దులు ఆటలు, పిండి వంటలు, రంగు రంగు ముగ్గులు, క్రీడా పోటీలు ఎంతో ఉత్సాహంగా గ్రామాల్లో కనపడతాయి. కానీ అవి అన్ని ఒకే చోట ఏర్పాటు చేసి సంక్రాంతికి అందరికి భోజనం పెట్టి మరి వారి సంప్రదాయాలను గుర్తు చేశారు మారాగాని శ్రీనివాసరారావు.మండల కేంద్రంలో అంకమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో గత మూడు రోజులు నుండి క్రీడా పోటీలు, ముగ్గులు పోటీలు నిర్వహించి చివరి రోజు శుక్రవారం విజయం సాధించిన వారికి బహుమతులు అందజేశారు. మండల దశాబ్ది ఉత్సవాలు సంక్రాంతి సంబరాలు ఎంతో ఘనంగా నిర్వహించారు. మాజీ శాసన సభ్యులు తాటి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నపురెడ్డిపల్లి మండలం నాడు ఏకపక్షంగా శాసన సభ సాక్షిగా తీసుకువచ్చి మండలాన్ని సాధించడం జరిగిందని, ఈ విజయంలో మారాగాని శ్రీనివాసరావు ఎంతో సహకరించారని అన్నారు. అనంతరం ముగ్గులు పోటీలో గెలుపొందిన పలువురు మహిళలకు షీల్డ్, గిఫ్ట్, నగదు బహూకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లాకావత్ లక్ష్మి, ఉప సర్పంచ్ మారాగాని అశోక్, మాజీ ఎంపిటిసి అయిలూరి కృష్ణారెడ్డి, వేముల నరేష్ తదితరులు పాల్గొన్నారు.


# రూ.6 లక్షలు ఇస్తే సైన్యంలో జాబ్



- ఇచ్చోడ కేంద్రంగా స్కామ్
- ఇద్దరు వ్యక్తులను అరెస్ట్

**టి మీడియా, జనవరి16,ఆదిలాబాద్ :** దేశ భద్రతా బలగాల్లో ప్రభుత్వ ఉద్యోగాలు పొందాలనే ఆశ చాలా మందికి ఉంటుంది. ఈ ఆశను ఆసరాగా చేసుకొని కొంతమంది కేటుగాళ్లు ఊహించని అక్రమాలకు పాల్పడుతున్నారు. నకిలీ పత్రాలు సృష్టిస్తూ లక్షల్లో కాసులు గడిస్తున్నారు. తహసీల్దార్ పేరిట నకిలీ నివాస ధృవీకరణ పత్రాలకు డబ్బులు వసూలు చేస్తున్న అక్రమార్కుల గుట్టును ఆదిలాబాద్ పోలీసులు రట్టు చేశారు.ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడలో గతేడాది మే నెలలో అక్రమ నివాస ధృవీకరణ పత్రాల జారీ వ్యవహారం తీవ్ర కలకలం రేపింది. ఉత్తరభారత దేశానికి చెందిన 110 మంది ఇచ్చోడ మండలంలో నివాసం ఉంటున్నట్లు నివాస ధృవీకరణ పత్రాల కోసం 181 సార్లు దరఖాస్తు చేసుకున్నట్లు తెలియడంతో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. భారత సైన్యంలో ఉద్యోగాలు పొందిన అభ్యర్థుల చిరునామా ఆధారంగా స్పెషల్ బ్రాంచి పోలీసులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టగా నివాస ధృవీకరణ పత్రాలు తహసీల్దార్ జారీచేసినవి కావని తేలడంతో ఈ ఘటన వెలుగుచూసింది.

తప్పుడు నివాస ధృవీకరణ పత్రాలతో ఉద్యోగం కొంత మంది వ్యక్తులు ముఠాగా ఏర్పడి మీ సేవా కేంద్రాల ద్వారా తహసీల్దార్ల సంతకాలను ఫోర్జరీ చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. తాజాగా అలాంటి ఘటన మరొకటి ఆదిలాబాద్‌లో బయటపడింది. మహారాష్ట్రకు చెందిన థాడ్ రోహిత్ బాపు అనే వ్యక్తి సిరికొండ మండలం పొన్నలో నివాసం ఉంటున్నట్లు నకిలీ నివాస ధృవీకరణ పత్రం పొందాడు. దాని ఆధారంగా పారా మిలటరీలోని అస్సాం రైఫిల్ విభాగంలో ఉద్యోగం పొందినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఈ నకిలీ పత్రం జారీచేయటంలో ఇచ్చోడ మీ సేవా కేంద్రం నిర్వహకుడు నర్సాడే నాగ్‌సేన్ అనే యువకుడు ప్రధాన పాత్ర పోషించాడు. మధ్యవర్తిగా వ్యవహరించిన గుడిహత్నూర్‌కు చెందిన గణేష్ అనే మరో వ్యక్తిని సైతం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.



**ఒక్కో దానికి రూ. 6 లక్షలు**

నకిలీ పత్రాల తయారీ వెనక ఇచ్చోడ, సిరికొండ, గుడిహత్నూర్ మండలాల్లో మూడు ముఠాలు పనిచేస్తున్నట్లు పోలీసులు కనిపెట్టారు. వీరికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే కాకుండా రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి జిల్లాల్లో మరికొంతమంది వ్యక్తులు సహాయ సహకారాలు అందిస్తున్నట్టు పోలీసులు విచారణలో గుర్తించారు. ఒక్కో నకిలీ నివాస ధృవీకరణ పత్రానికి రూ. 6 లక్షలు వసూలు చేశారని పోలీసులు తెలిపారు. మీసేవా కేంద్రాల నిర్వాహకుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని తహసీల్దార్ల సంతకాలను ఫోర్జరీ చేసి నకిలీ పత్రాలు జారీచేసే దందా నడిపిస్తున్నారని పోలీసులు తెలిపారు.తాజాగా గుడిహత్నూర్‌లో కల్యాణలక్ష్మి డబ్బుల కోసం, ఇచ్చోడ మండలంలో ఓ అభ్యర్థిని సర్పంచి పదవికి పోటీ చేయకుండా ఉండేందుకు ఓ వ్యక్తి చిరునామాను ఆయనకే తెలియకుండా మార్పిడి చేయడంలో ఈ ముఠా పాత్ర ఉన్నట్లు వెలుగులోకి వచ్చింది. కేసును సీరియస్‌గా తీసుకున్న జిల్లా పోలీసు యంత్రాంగం అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తోంది. దర్యాప్తు వేగవంతం చేసి ముఠా గుట్టు రట్టు చేస్తామని ఎవర్నీ వదలబోమని పోలీసులు స్పష్టం చేశారు.

# ధరణి, భూభారతిలో అక్రమాలు

యాదాద్రి జిల్లా. 2. జెల్లా పాండ, వయసు: 46 సంవత్సరాలు, యాదాద్రి జిల్లా. 3.మహేశ్వరం గణేష్ కుమార్, వయసు: 39 సంవత్సరాలు యాదాద్రి జిల్లా. 4. ఈగజులపాటి శ్రీనాథ్ వయసు: 35 సంవత్సరాలు, జనగామ. 5. యెనగంధుల వెంకటేష్, జనగామ. 6. కోదురి శ్రావణ్ వయసు: 35 సంవత్సరాలు, జనగామ. 7. కొలిపాక సతీష్ కుమార్ వయసు: 36 సంవత్సరాలు, కొడకండ్ల (ఎం), జనగామ. 8. తడూరి రంజిత్ కుమార్ వయసు 39 సంవత్సరాలు, నర్మెట్ట, జనగామ. 9. దుంపల కిషన్ రెడ్డి, వయసు: 29 సంవత్సరాలు, ఆత్మకూర్ (ఎం), యాదాద్రి జిల్లా, 10. దశరథ మేఘావత్ వయసు: 28 సంవత్సరాలుతురుపల్లి. 11. నారా భాను ప్రసాద్, వయసు: 30 సంవత్సరాలు, యాదగిరిగుట్ట, 12. గోపగాను శ్రీనాథ్, వయసు: 32 సంవత్సరాలు, శివ కుమార్, వయస్సు 33, అమంగల్, నల్లగొండ. 15. అలేటి నాగరాజు, వయస్సు 32, యాదాద్రి జిల్లాకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.యాదాద్రి జిల్లా, 13. ఒగ్గ కర్నాకర్, వయసు: 42 సంవత్సరాలు, యాదాద్రి జిల్లా. 14. కమల్లఈ అరెస్టు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, వివరాలను వెల్లడిస్తూ ఈ కుంభకోణంలో ప్రధాన నిందితులైన పసునూరి బసవరాజు, జెల్లా పాండు ఇరువురు యాదాద్రి-భువనగిరి జిల్లా యాదగిరి గుట్లలో ఆన్లైన్ సర్వీస్ నిర్వహించేవారు, ఇందులో నిందితుల్లో ఒకడైన గణేష్ తనకు తాను ఆన్లైన్ సెంటర్లతో పరిచయం చేసుకొని చెల్లించాల్సిన మొత్తాన్ని ఎన్.ఆర్.ఐ ఖాతా పే చేస్తానని చెప్పి రైతుల నుండి మొత్తం డబ్బులను మీ సేవ వ్యక్తుల ద్వారా వసూలు చేయించి అట్టి వసూలు చేసిన డబ్బు నుండి ఆన్లైన్ సర్వీస్ వ్యక్తులకు మరియు మధ్యవర్తులకు కమిషన్ చొప్పున డబ్బు అందజేస్తూ ఇ చాలాన్ లను ప్రధాన నిందితుడుకి పంపిచేవాడు. ఇలా వచ్చిన చలాన్లను బసవరాజు అట్టి ధరణి/భూభారతీ వెబ్సైట్లో ఇన్స్పెక్ట్ " ఎడిట్ అప్లికేషన్ ఉపయోగించి చాలన్ రుసుము తగ్గించేవాడు. అనంతరం అట్టి ఛలాన్ను మొబైల్ ద్వారా ఎడిట్ చేసి తిరిగి రైతులకు పంపేవాడు.ఇదే క్రమంలో నిందితులు మొబైల్ అప్లికేషన్ను ఉపయోగించి నిందితులు ప్రభుత్వానికి చెల్లించిన రుసుము కు సంబంధించి వెబ్సైట్లో జారీ అయిన రసీదులను చెల్లించాల్సిన దాని కంటే తక్కువగా మార్పు చేసి అనంతరం మార్పు చేసిన రుసుమును మాత్రమే ప్రభుత్వానికి చెల్లించిన నకిలీ చలాన్లను స్థానిక యం.ఆర్.ఓ/ రిజిస్ట్రేషన్ కార్యాలయములో మధ్యవర్తుల ద్వారా సమర్పిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొదుతూ మోసాలకు పాల్పడేవారు. ఈ విధంగా ప్రధాన నిందితులు ఇద్దరు సులభంగా డబ్బు సంపాదించడానికి



అలవాటు పడి కావున జనగామ, యాదాద్రి జిల్లాల్లో మీ సేవ, ఆన్లైన్ సర్వీసులు, మధ్యవర్తుల వద్ద నమోదు కావాల్సిన ధరణీ, భూ భారతి రిజిస్ట్రేషన్ పత్రాలను ప్రధాన నిందితులు తమ వద్దనే వెబ్ సైట్లో నమోదు చేసేవారు. ఇందుగాను ప్రధాన నిందితులు మిగితా వారికి పది శాతం నుండి 30శాతం వరకు కమిషన్ చెల్లించేవారు.ఈ కేసుకు సంబంధించి జనగామ, యాద్రాద్రి జిల్లాల్లో 1,080 పత్రాలకు సంబందించిన లావా దేవిల్లో నిందితులు మోసాలకు పాల్పడ్డారు. అలాగే ఈ రెండు జిల్లాలో జరిగిన ఈ కుంభకోణానికి సంబంధించి 22 కేసులు నమోదు కాబడ్డాయి. ఇందులో జనగామ జిల్లాలో 7 కేసులు, యాదాద్రి జిల్లాలో 15 కేసులు నమోదు కాబడ్డాయని వరంగల్ పోలీస్ కమిషనర్ వెల్లడించారు.ఈ ముఠా పట్టుకోవడం ప్రతిభ కనబరిచిన జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్, ఏ.ఎస్పీ పండరి చేతన్, జనగామ ఇన్స్పెక్టర్ సత్యానారయణ రెడ్డి, రఘునాథపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డితో ఇతర ఎస్.ఐలు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

# జాతీయ రహదారిపై వాహనాల రద్దీ

విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ పెరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లా పంతంగి, కొర్లపహాడ్ టోల్ ప్లాజాల వద్ద వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. పంతంగి టోల్ ప్లాజా వద్ద మొత్తం 16 టోల్ బూత్‌లకు గాను, విజయవాడ వైపు ప్రయాణించే వాహనాల కోసం 11 టోల్ బూత్‌లను తెరిచి వాహనాలను పంపిస్తున్నారు. కొర్లపహాడ్ టోల్ ప్లాజా వద్ద ఆరు బూత్?లను తెరిచి విజయవాడ వైపు వాహనాలను పంపిస్తున్నారు. వాహనాల రద్దీకి అనుగుణంగా టోల్ బూత్?లను ఆపరేటింగ్ చేస్తున్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వాహనాల రద్దీని పోలీసులు క్రమబద్ధీకరిస్తున్నారు.

**భారీగా నిలిచిపోయిన వాహనాలు**

హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. అబ్దుల్లాపూర్?మెట్ ఇనాంగూడ వద్ద కట్టెల లోడ్‌తో వెళ్తున్న లారీ బోల్తా పడింది. ఈ క్రమలో లారీ లోని కట్టెలు రోడ్డుపై అడ్డంగా పడటంతో దాదాపు 6 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఇమామ్ గూడ నుంచి ఔటర్ రింగ్ రోడ్ వరకు భారీగా వాహనాలు నిలిచిపోయాయి. వెంటనే స్పందించిన పోలీసులు రోడ్డుపై బోల్తా పడిన లారీ, కర్రలను తొలగించారు. హైదరాబాద్- విజయవాడ హైవేపై ట్రాఫిక్ క్లియర్ చేశారు. విజయవాడ వైపు సాఫీగా ప్రయాణాలు సాగుతున్నాయి.

**విధినిర్వహణలో కానిస్టేబుల్ మృతి**

విధుల్లో ఉన్న ఓ కానిస్టేబుల్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం వద్ద చోటు చేసుకుంది. సీఐ మన్మథ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ కోల నరేశ్ (40) మంగళవారం తెల్లవారుజామున జాతీయ రహదారిపై పెట్రోలింగ్ చేస్తున్నారు. విజయవాడ మార్గంలో జాతీయ రహదారి పక్కన ప్రమాదకరంగా నిలిపి ఉంచిన వాహనాలను తీయించేందుకు జాతీయ రహదారి దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నరేశ్ అక్కడికక్కడే మృతి చెందారు. కోల నరేశ్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ప్రజల ప్రాణరక్షణే లక్ష్యం

- మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి

**టీ మీడియా, జనవరి 15, పినపాక**

రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రజల ప్రాణాలను కాపాడటమే ప్రధాన లక్ష్యంగా రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం పినపాక మండలం ఐలాపురం క్రాస్ రోడ్డు వద్ద శుక్రవారం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన వల్లే జరుగుతున్నాయని అన్నారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరమని, ఇది కేవలం వాహనదారుడికే కాదు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పుగా మారుతుందని హెచ్చరించారు. వేగ నియంత్రణ పాటించడం, మొబైల్ ఫోన్ ఉపయోగించకుండా వాహనం నడపడం వంటి అంశాలు ప్రమాదాల నివారణలో కీలకమని వివరించారు. ముఖ్యంగా యువత ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని చెప్పారు. పాదచారులు కూడా జాగ్రత్తలు పాటించాలని, రోడ్డు దాటేటప్పుడు రోడ్డు ఇరువైపులా చూసుకొని దాటాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ ట్రాఫిక్ నియమాలు పాటించడం అవసరమని అన్నారు.




భూపాలపట్నం సర్పంచ్ స్వప్న మాట్లాడుతూ, గ్రామస్థాయిలోనూ రోడ్డు భద్రతపై విస్తృత ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పొట్లపల్లి సర్పంచ్ మద్దెల సమ్మయ్య, గడ్డంపల్లి సర్పంచ్ పడిగా కృష్ణవేణి మాట్లాడుతూ, స్థానిక సంస్థలు పోలీస్ శాఖతో కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అభిప్రాయపడ్డారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. మీడియా కూడా రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో కీలక పాత్ర పోషించాలన్నారు. నిత్యం ప్రమాదాలపై వార్తలు ప్రచురించడంతో పాటు నివారణ చర్యలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందని చెప్పారు. అనంతరం ప్రమాదంలో మరణించిన వారి కుటుంబ సభ్యులతో మాట్లాడించారు.